తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

8 ఆగస్టు 2025

సంపుటి : 354

సంచిక : 2

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

### ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

- వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం
- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం

**న్యూఢిల్లీ,**
భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు.

-మిగతా 2 లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

- నామినేషన్లకు 21 చివరితేదీ..25న ఉపసంహారణ
- సెప్టెంబర్ 9న రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నిక

**న్యూఢిల్లీ**
సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం తాజాగా గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అధికారికంగా నామినేషన్ పక్రియను ప్రారంభించింది. నోటిఫికేషన్‌లోని వివరాల ప్రకారం నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ. నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేది ఆగస్టు 25గా నిర్ణయించారు. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పార్లమెంటు- వర్షాకాల సమావేశాల మొదటిరోజే ఆకస్మికంగా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో అనివార్యంగా ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక జరగనుంది. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ నిర్వహించే పరోక్ష ఎన్నికల ద్వారా ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ జరుగుతుంది.

-మిగతా 2 లో

## బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి



### బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నపిస్తాం
- బీజేపీ, బీఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,**
బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ

-మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

- కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**న్యూఢిల్లీ,**
బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే

-మిగతా 2 లో




## ఓట్ చోరీ

- మహారాష్ట్ర ఎన్నికల్లో 40లక్షల ఓట్లు రహస్యంగా జోడించారు
- ఎన్నికల కమిషన్‌పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు..!

**న్యూఢిల్లీ**
కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘంపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఆయన మీడియా సమావేశం నిర్వహించి ఓట్ల దొంగతనం ఎలా జరిగిందో మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో 40లక్షల ఓట్లు రహస్యంగా జోడించారని ఆరోపించారు. 2024 లోక్‌సభ, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య ఈ ఓటర్లు ఓడించారన్నారు. ఇటీవల రాహుల్ గాంధీ వరుసగా ఎన్నికల కమిషన్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే.మహారాష్ట్ర, కర్నాటకతో పాటు పలు చోట్ల ఓటర్ల జాబితా ఆధారంగా చేసుకొని ఈసీపై మండిపడుతున్నారు. ఓటర్ల జాబితాలో చేర్చిన లక్షలాది ఓటర్లను ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించకుండా ఓట్లను దొంగిలిస్తున్నారన్నారు. ఎన్నికల కమిషన్‌ను

-మిగతా 2 లో



## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

- చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ
- పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల

**హైదరాబాద్,**
చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా

-మిగతా 2 లో

## మనము తగ్గేదేలే అనాల్సిందే



- భారత్ ప్రతీకారం తీర్చుకోవాలి..
- అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే
- ట్రంప్ టారిఫ్స్‌పై శశిథరూర్

**న్యూఢిల్లీ,**
భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాల్రు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు.

-మిగతా 2 లో

## అందరి లెక్కలు సరిచేస్తాం

- కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు
- మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారు
- పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం
- తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి




**హైదరాబాద్,**
రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూముల విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు

-మిగతా 2 లో

## బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సీఎం వినతి
- మంత్రులతో కలసి ఖర్గేతో భేటీ అయిన రేవంత్
- బీసీ బిల్లును బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీఆర్ఎస్ శిఖండిపాత్ర పోషిస్తుందని మండిపాటు



**న్యూఢిల్లీ,**
బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ఒత్తిడి పెంచాలని సిఎం రేవంత్ నేతృత్వంలోని బృందం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కోరింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ దిల్లీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పార్లమెంట్‌లోని రాజ్యసభ విపక్ష నేత

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి తరువాయి)

దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక, కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది. మన దేశం నుంచి ఎగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అందుకు ఆమోదిస్తే.. దేశంలోని రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నితమైన అంశం అయినందున.. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపునకు భారత్ ససేమిరా అంది. గతంలోనూ ఈ విషయంపై ఇరు దేశాల మధ్య పలుమార్లు చర్చలు జరిగినా ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో అగ్రరాజ్యం ఆగ్రహించినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా నుంచి న్యూదిల్లీ చమురు కొనుగోలును కూడా అమెరికా తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత్‌పై సుంకాలను రెట్టింపు చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలను భయపెడుతున్న సంగతి తెలిసిందే. తన మాట వినటం లేదన్న కోపంతో ఇండియాపై ఏకంగా 50 శాతం టారిఫ్‌లు విధించారు. రష్యాతో చమురు ఒప్పందాలు క్యాన్సిల్ చేసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ భారత్ మాత్రం తగ్గడం లేదు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ టారిఫ్‌ల విషయంలో ఓ క్లారిటీ- ఇచ్చారు. ట్రంప్ మతిపోయేలా సమాధానం ఇచ్చారు. మేము వెనక్కు తగ్గే అవకాశమే లేదు. మాకు రైతుల సంక్షేమమే ముఖ్యం. అదే మా ప్రధాన లక్ష్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల విషయంలో భారత్ ఎప్పుడూ వెనక్కు తగ్గదు. మాకు తెలుసు. దీని కారణంగా చాలా పెద్ద మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని. దానికి కూడా మేము సిద్ధమే. భారత్ కూడా సిద్ధమే అని మోదీ స్పష్టం చేశారు.

# బీసీ బిల్లును వెంటనే ఆమోదించండి

(మొదటి తరువాయి)

ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

(మొదటి తరువాయి)

చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# అందరి లెక్కలు సరిచేస్తాం

(మొదటి తరువాయి)

కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ఎలాన్‌ను ప్రవేశపెట్టాలి. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు.

# బీసీ బిల్లుపై పార్లమెంట్‌లో ఒత్తిడిపెంచండి

(మొదటి తరువాయి)

ఛాంబర్‌కు వెళ్లిన సీఎం బృందం బీసీ పోరుబాట ధర్నా, ఇతర కార్యక్రమాల గురించి ఖర్గేకు సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో కులగణన జరిగిన తీరు, అసెంబ్లీలో బిల్లుల ఆమోదం అంశాలను వివరించారు. బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాష్ట్రపతి అపాయింట్‌మెంట్‌కు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాకు ఇండియా కూటమి పార్టీల ఎంపీలు సంఘీభావం తెలిపిన విషయాన్ని ఖర్గేకు సీఎం వివరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో కులగణన చేపట్టిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ సర్వే లెక్కల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించి రాష్ట్రపతికి పంపాం. ఆ రిజర్వేషన్లపై పోరాడేందుకే దిల్లీకి వచ్చాం. జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా నిర్వహించి కేంద్రాన్ని నిలదీశాం. గల్లీలో కాదు.. దిల్లీలోనే తేల్చుకుందామని దేశ రాజధానికి వచ్చాం. ఈ ధర్నాకు 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారని సిఎం అన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా అడ్డుకున్నారు. ఆ అపాయింట్‌మెంట్ కోసం మంత్రివర్గం మొత్తం ఎదురు చూస్తోంది. రాష్ట్రపతిని కలిసే అవకాశం మాకు ఇవ్వకపోవడం శోచనీయం. ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఓబీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు భాజపా చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని భాజపాతో భారత రాష్ట్ర సమితి అంటకాగుతోంది. భాజపా తప్పిదాలను భారత రాష్ట్రసమితి నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. మా ధర్నాలో ఆ పార్టీ రాజ్యసభ ఎంపీలు పాల్గొనలేదు సరికదా.. మమ్మల్ని అవహేళన చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్లను ఆ రెండు పార్టీలు అడ్డుకుంటున్నాయి. వారిని బీసీ ద్రోహులుగా తెలంగాణ సమాజం భావిస్తోంది. ఏ సమస్యను దీర్ఘకాలం వాయిదా వేసినా అది మిమ్మల్నే బలితీసుకుం టుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలుపాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేతలు అందరూ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ రాకుండా మోదీ, అమిత్‌షా అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దక్కకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ ఎప్పుడూ అన్యాయం చేస్తూనే ఉందని విమర్శించారు. రిజర్వేషన్లపై బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ శిఖండి పాత్ర పోషిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి ధర్నాలో బీఆర్ఎస్ ఎందుకు పాల్గొనలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.ధర్నాలో పాల్గొనకపోగా అవహేళన చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్యానించారు. కులగణనలో సంపూర్ణ వివరాలు సేకరించామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో..42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రెండు బిల్లులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని ఇ÷ూ చట్టం చేసిందని, ఇ÷ూ చేసిన చట్టాన్ని అధిగమించేందుకే ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లు- చెప్పారు. 4 నెలలు గడుస్తున్నా బిల్లులను రాష్ట్రపతి ఆమోదించలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం క్షేత్రస్థాయిలో అన్ని ప్రయత్నాలు చేసినట్లు- తెలిపారు. శాసనసభలో ఏకగ్రీవ ఆమోదంతోనే చట్టాలను ఢిల్లీకి పంపామని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు
# పోరాడుతాం

(మొదటి తరువాయి)

ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

(మొదటి తరువాయి)

ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు ఏ పార్టీ విప్‌కి కట్టుబడి ఉండనవసరం లేదు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు- సభ్యులు ఎన్నుకుంటారు. ఈ కారణంగా ఎన్‌డీఏ తన అభ్యర్థిని సులభంగా ఎన్నుకోగలదు. రెండు సభల ప్రస్తుత బలం 786. అభ్యర్థి గెలవడానికి 394 ఓట్లు- అవసరం. ఎన్‌డీఏకు లోక్‌సభలో 293 మంది ఎంపీలు, రాజ్యసభలో 129 మంది ఎంపీలు ఉన్నారు మొత్తం ఓట్ల బలం 422. ఇది ఉపరాష్ట్రపతి ఎన్నికకు అవసరమైన సంఖ్య కంటే అధికం.

# ఓట్ చోరీ

(మొదటి తరువాయి)

దోషిగా పేర్కొంటూ.. ఈసీ విశ్వసనీయత సందేహాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సేకరించిన ఆధారాలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ.. బీజేపీ ఓట్లను దొంగిలిస్తుందన్నారు. ఓటర్ల జాబితా అంశంపై ఈసీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో కొన్ని నెలల్లోనే లక్షలాది మంది ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చారని.. ఇది చాలా ఆందోళనకరమైన విషయమన్నారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఓటర్ల సంఖ్య పెరగడం కూడా ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధి సాక్ష్యాలను సేకరించేందుకు ఆరు నెలలు పట్టిందన్నారు. ఈ సందర్భంగా ఈసీకి ఆయన పలు ప్రశ్నలు సంధించారు. సాయంత్రం 5గంటల తర్వాత ఓటింగ్ ఎందుకు పెరిగింది ? ఎన్నికల కమిషన్ దీనికి సమాధానం చెప్పాలి లన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నలు అడిగిందని, ఇప్పటి వరకు ఒక్క సమాధానం ఇవ్వలేదన్నారు. ఈ సందర్భంగా 2024 నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ.. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత, అసెంబ్లీ ఎన్నికలు 'రిగ్గింగ్' అయ్యాయని మా అనుమానాలు నిజమయ్యాయన్నారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

(మొదటి తరువాయి)

అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు.

# జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి





-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-రోప్ వే ఏర్పాటుతో ఖమ్మం ఖిల్లాకు పూర్వ వైభవం
-ఖమ్మం ఖిల్లా,నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని క్షేత్ర స్థాయిలో సందర్శించన జిల్లా కలెక్టర్

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు07(తరంగాలు)**
ఖమ్మం జిల్లాను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం ఖమ్మం ఖిల్లా,జాఫర్ బావి నేలకొండపల్లి లోని బౌద్ధ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి చేపట్టాల్సిన పర్యాటక పనులను గురించి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...ఖమ్మం ఖిల్లా మంచి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రూ.29 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఖమ్మం ఖిల్లా రోప్ వే నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఇట్టి నిధులలో రూ.15 కోట్లు ఖమ్మం నగరపాలక సంస్థ,రూ.14 కోట్లు టిజియుఐడిసి సమకూర్చుతున్నట్లు తెలిపారు.రోప్ వే నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి చేసినట్లు,వారం రోజుల్లో పనులు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.కలకత్తా కు చెందిన కన్వేయర్ అండ్ రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు చేయనున్నట్లు తెలిపారు.జాఫర్ బావి,ఖిల్లా అభివృద్ధితో ఖమ్మం పర్యాటక పాంతంగా మారుతుందని అన్నారు.తలపెట్టిన పునరుద్ధరణ పనులు,సుందరీకరణ చేసే ప్రాంతాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపాన్ని మంత్రి ఆదేశాల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో గొప్ప పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దనున్నట్లు కలెక్టర్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్,బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్యతో కలిసి బౌద్ధస్తూపాన్ని సందర్శించారు.చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనుల విషయమై క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఇప్పటికే రూ. 2.5 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు.పర్యాటకుల బసకు విడిది కేంద్రం నిర్మాణం చేసినట్లు తెలిపారు. మ్యూజియం, బౌద్ధ మెడిటేషన్ హాల్,బుద్ధుని జీవిత చరిత్ర తెలిపే శిల్పాలు,మంచి ప్రవేశ ద్వారం డిజైన్ చేయాలన్నారు. మౌళిక వసతుల కల్పన చేయాలన్నారు .రెస్టారెంట్, కన్వెన్షన్ సెంటర్,థీమ్ పార్క్,బాలసముద్రం చెరువులో బోటింగ్ ఏర్పాటుకు ప్రణాళిక చేయాలన్నారు.బౌద్ధ స్థూపానికి బాల సముద్రం చెరువును అనుసంధానం చేసి,అభివృద్ధి చేస్తే ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించవచ్చున్నారు.ప్రతి కట్టడం బౌద్ధ శైలిని పోలి ఉండేలా చూడాలన్నారు.బౌద్ధ స్థూపం వద్ద ఉన్న స్థలంలో గ్రీనరీతో పాటు,ఎక్కడెక్కడ ఎటువంటి నిర్మాణం చేపట్టాలో మ్యాపు సిద్ధం చేయాలన్నారు. నిర్వహణ,పరిశుభ్రత,రక్షణ చర్యలకు ప్రణాళిక చేయాలన్నారు.హెరిటేజ్ కన్సల్టెంట్ ని సంప్రదించి,బుద్ధవనానికి దీటుగా బౌద్ధస్తూపాన్ని అభివృద్ధి చేయాలన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు,జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి,ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు,నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు,పర్యాటక శాఖ డిఇ రామకృష్ణ,ఎన్ఎస్ఎస్ అసోసియేట్ చీఫ్ కన్సల్టెంట్ వెంకటేష్,అధికారులు,తదితరులు ఉన్నారు.

# 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

-ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**న్యూఢిల్లీ,ఆగస్టు 7, తరంగాలు :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నేతన్నలు,చేనేత కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే దేశానికి "రోల్ మోడల్","రేర్ మోడల్ "అని గొప్పగా ప్రకటించుకున్నదే తప్ప,శాస్త్రీయ పద్ధతులు పాటించలేదని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014లో ఒకే ఒక్క రోజులో శాస్త్రీయంగా,నిబద్ధతతో, చిత్తశుద్ధితో సర్వే జరిపించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరిపించిన సర్వే తప్పులతడకగా ఉందని బీసీలు లెక్కలతో సహా వివరించి ఉద్యమించడం జరిగిందన్నారు.బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 24లక్షలు తక్కువ చేసి చూపిందని,52శాతం గా ఉన్న జనాభాను 46 శాతమే అని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీ తెలంగాణ భవన్ లో గురువారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,విప్ దీవకొండ దామోదర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవితలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసే విషయంలో చిత్తశుద్ధి లేకనే రేవంత్ రెడ్డి ఢిల్లీకి వచ్చి హడావుడి చేశారన్నారు.ప్రత్యేక రైలులో తెలంగాణ నుంచి ఢిల్లీకి వచ్చిన వారెందరో, ధర్నాకు హాజరైన వారెంత మందో,ఎందుగురించి వచ్చారో,ఆ "హైడ్రామా"దేనికోసమో,వారి ఆర్భాటం ఎందుకో ఆ పార్టీ నాయకులకే తెలియని పరిస్థితి అన్నారు.ఈ ధర్నాకు ఆ పార్టీ అధి నాయకులు రాహూల్, ప్రియాంకాగాంధీలు హాజరు కాలేదని,రాజ్యాగం 9వ షెడ్యూల్ ద్వారా 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలంటూ రాష్ట్రపతికి కనీసం విజ్ఞప్తి కూడా చేయలేదన్నారు.కాంగ్రెస్ ధర్నా వల్ల తెలంగాణకు, బీసీలకు ఒరిగిందేమీ లేదని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన 432 హామీలను నెరవేర్చలేక,చాత గాక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ను, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించడమే ఒక పనిగా పెట్టుకున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.నోటికొచ్చిన వాగ్ధానాలు చేసి,మోసపు,మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,వాటి అమలు గురించి బీసీలు,అన్ని వర్గాల ప్రజల నుంచి వత్తిడి పెరగడంతో ఆ పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎంపీ రవిచంద్ర అన్నారు.చట్టసభల్లో మహిళలు,బీసీలకు 33శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీలో కేసీఆర్ 2014లోనే తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు మరోసారి గుర్తు చేశారు.ధర్నాలు,డ్రామాలు, బీఆర్ఎస్ నాయకులపై అనవసరమైన ఆరోపణలకు రేవంత్ రెడ్డి స్వస్తి చెప్పి బీసీల 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడంపై దృష్టి పెట్టాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.ఇందుకు గాను కాంగ్రెస్ అధిష్టానం ద్వారా ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి తెచ్చి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టించాలని, దీనికి తమ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో కూడా రిజర్వేషన్స్ అమలు పర్చాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.

# రూ.5లక్షల ఎల్ఓసీ అందజేత

-ఆపధకాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేనాగరాజు కు కృతజ్ఞతలు తెలిపిన సుతారపు ప్రవీణ్ కుటుంబ సభ్యులు



**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 7, తరంగాలు :**
బాధిత కుటుంబానికి రూ. 5లక్షల ఎల్ ఓ సీ ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన సుతారపు ప్రవీణ్ లివర్ సమస్య తో బాధపడుతున్న క్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం బాధిత కుటుంబానికి రూ. 5లక్షల ఎల్ ఓ సీ కాపీని హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సుతారపు ప్రవీణ్, యాకయ్య ఎమ్మెల్యే నాగరాజు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు వన్నాల వెంకటరమణ పరామర్శ





**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు :**
మృతుల కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన పోశాల సారంగపాణి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ స్థానిక నాయకులతో కలిసి సారంగపాణి చిత్రపటానికి పూలు సమర్పించి, నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులైన యోగా గురువు శ్రీనివాస్ గురూజీని, బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి పోశాల సురేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన తక్కళ్ళపెల్లి వనదేవత బుధవారం రాత్రి మృతి చెందాగా ఆమె అంతిమ సంస్కారాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వన్నాల వెంకటరమణ తోపాటు స్థానిక మాజీ సర్పంచ్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు , యువమోర్చ మండల అధ్యక్షులు పెండోట మహంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి పార్టీకి తీరని లోటు

బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్





**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు :**
బీజేపీ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,ఠాకూర్ రవీందర్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి, వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కూనమళ్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, శీలం సత్యనారాయణ, పొదిళ్ల రామచందర్, రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, కుంభం కోమల్ రెడ్డి, , బానోత్ రమేష్, పట్టణ కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజకుమార్, తప్పేట్ల సతీష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ ప్రతినిధి,ఆగస్టు 7, తరంగాలు:**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు
# అన్నప్రాసన కార్యక్రమం

తల్లిపాలు అమృతంతో సమానం సిడిపిఓ కవిత.




**పాలేరు ఆర్సీ,07ఆగస్టు (తరంగాలు )**
పాలేరు నియోజకవర్గంలో ని తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి మొదటి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు. తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ముర్రుపాలు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు తాగించడం వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి గర్భిణి ప్రసవం పొందిన వెంటనే ముర్రు పాల విషయంలో అశ్రద్ధ వహించవద్దని, ముర్రుపాలె శిశువుకి మొదటి టీకా అని తెలియజేశారు. ప్రతి అంగన్వాడీ టీచర్ బాధ్యతగా ముర్రుపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు ముందుగానే వివరించాలని తెలిపారు. ప్రతి అంగనవాడి కేంద్రంలో మునగాకు పొడిని సిద్ధం చేసి ఉంచారని, అది తినడం వలన గర్భిణీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతి ఒక్క గర్భిణీ క్రమం తప్పకుండా అంగన్వాడి సెంటర్లలో మునగాకు పొడిని ఆహారంలో భాగంగా రోజు తినాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు సిడిపిఓ కవిత, సూపర్వైజర్ సావిత్రి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, టీచర్స్ వాణి, సుభాషిని, లక్ష్మి, వీరబాబు, ఏఎన్ఎం నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ గీత, స్వరూప, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి ఎదిగాయి

**-ఆరు లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం**
**-పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక**
**-తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్**




**ఖమ్మం జిల్లా బ్యూరో/ఆగస్టు07(తరంగాలు) ఖమ్మం:**
దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు,ఇంటర్,డిగ్రీ కళాశాల లు ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం,నేడు గురుకులాలు ఎవరెస్ట్ స్థాయికి చేరుకున్నాయని,దాదాపు 6 లక్షల మంది విద్యార్థులకు ఆశ్రమం కల్పిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి కేవలం 293 గురుకుల పాఠశాలలు ఉండగా,నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో 709 కి పైగా కొత్త గురుకుల పాఠశాలలు కొన్ని ఇంటర్,డిగ్రీ కాలేజీలు ప్రారంభించడం జరిగింది అన్నారు.మొత్తం వెయ్యికి పైగా గురుకులాల్లో సుమారు ఆరు లక్షల మంది విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన ఉచిత విద్యా బోధనతో పాటు భోజన,వసతి సదుపాయలు కల్పిస్తుదని,ఐఐటీ,ఐఐఎం,నీట్,దేశ విదేశాలలో క్యాట్,మ్యాట్,సాయుధబలగల పరీక్షలలో శిక్షణ నిస్తూ,కంప్యూటింగ్ కోడింగ్,డేటా సైన్స్,మేషన్ లెర్నింగ్,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిలో గురుకులాలు ప్రత్యేక శిక్షణనిస్తున్నాయని అన్నారు.టి జి పి ఎ వ్యవస్థాపక అధ్యక్షులు మోతుకూరి యాదయ్య ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్ సారథ్యంలో అసోసియేషన్ కొనసాగుతున్నాయని,అందులో భాగంగా తెలంగాణ గురుకులాలు పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తూ వారికి నియమక పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జీ వరకాల విజయ కుమారి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మతంగి అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ముత్యాల.రాజు,సహాయ కార్యదర్శి కొల్లి.వర్మ, ప్రచార కార్యదర్శి దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజయ్యకు కడియం శ్రీహరికి నక్కకు నాగలోకానికి తేడా..

**-దమ్ముంటే కడియం శ్రీహరి రాజీనామా చేయాలి..**
**-కడియం అండతో భూ దందా, ఇసుక దందా..**
**-అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ నేతలు..**
**-రాష్ట్ర, జిల్లా సాధన చరిత్ర రాజయ్యది..**
**-రాజయ్యను విమర్శిస్తే.. ఖాబార్దార్..**



**రఘునాథపల్లి: 7(తరంగాలు న్యూస్)**
బిఆర్ఎస్ నుండి గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి దమ్ముంటే రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరాలని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేస్తే కొంతమంది రాజయ్యపై అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని రాజయ్యను విమర్శిస్తే ఖాబర్దార్ అని బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్, మండల బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ లు హెచ్చరించారు. గురువారం రఘునాథపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాటికొండ రాజయ్య తన రాజకీయ భవిష్యత్ ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర, జనగామ జిల్లా సాధనలో ముందున్నారని వారు అన్నారు.తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతూ నీరుగారుతున్న సమయంలో అప్పటి అధికార పార్టీలో ఉన్న రాజయ్య రాష్ట్ర సాధన ముఖ్యం అని ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వచ్చారని అన్నారు. రాజయ్య లాగా దమ్ముంటే.. కడియం శ్రీహరి రాజీనామా చేసి గెలవాలని అన్నారు. రాజయ్య పెట్టిన రాజకీయ బిక్షతో కొందరు పదవులు అనుభవించి, కాంట్రాక్ట్ పనులు చేసుకొని ఆర్థికంగా ఎదిగిన వారు నేడు రాజయ్యను విమర్శించడం తగదని అన్నారు. కడియం అండతో అవినీతి అక్రమాలకు పెరిగిందని అన్నారు. రాజయ్య వస్తే మంది లేరని అనడం.. పనికిరాని కౌరవులు ఎందుకు.. ఆయిమన్న ఐదుగురు పాండవులు చాలని అన్నారు. ఎవరు అవినీతి పరులో.. ఎవరు నిజాయితీ పరులో ప్రజలకు తెలుసు అని అన్నారు. దమ్ముంటే రాజయ్యను విమర్శించే నాయకులు కడియం శ్రీహరి ఏపార్టీలో ఉన్నాడో.. కడియం శ్రీహరి చేత చెప్పించాలని వారు డిమాండ్ చేశారు. కళ్ళబోలి మాటలు కాదు అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. రాజయ్యపై మరోసారి ఆరోపణలు చేస్తే సహించేది లేదని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు

**పుట్టిన చిన్నారులకు తల్లి ముర్రుపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది**
**సింగిల్ విండో వైస్ చైర్మన్" డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**






**మహబూబాబాద్ ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు0 7, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో తల్లిపాల వారోత్సవాలు , అక్షరాభ్యాసం, శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్ వైజ ర్ ప్రేమ జ్యోతి, కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి, డాక్టర్ల సలహాలు సూచనలు పాటిస్తూ వారు శారీరక శ్రమ వాకింగ్ సొంత పనులు కొంతమేర చేస్తే నార్మల్ డెలివరీ అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి డాక్టర్ల సూచన మేరకు పాటించాలి. డెలివరీ అయిన గంటలోపు పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలి దాని వలన ఆ పాలలో ఉన్న విటమిన్లు ఆ పుట్టిన పాపకు అందడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పుట్టిన పాపకు తల్లి పడుకొని పాలను ఇవ్వకుండా కూర్చొని ఇవ్వాలని, పుట్టిన పిల్లలకు టైం ప్రకారం గా టీకాలు వేయించాలి. అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వం ఇస్తున్నటువంటి పౌష్టికాహారాన్ని తీసుకొని బాలల సంరక్షణ చేపట్టాలని సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్స్ బానోత్ జ్యోతి, సుజాత, తిమ్మంపేట సబ్ సెంటర్ ఎం ఎల్ .హెచ్ .పి ప్రత్యూష, ఆయాలు రాదా, వెంకటమ్మ, ఏఎన్ఎం యాకమ్మ, ఆశా వర్కర్ శీనమ్మ గర్భిణీ స్త్రీలు పిల్లలు పాల్గొన్నారు.

# దేశ భక్తిని సాటి చెప్పే కార్యక్రమం హర్ ఘర్ తిరంగా

**-హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ**






**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు:**
వరంగల్ జిల్లా పార్టీ కార్యలయంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా సన్నాహక కార్యశాలలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ముఖ్య అదితిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వన్నాల వెంకట రమణ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్నారు. దేశ భక్తిని సాటి చెప్పే కార్యక్రమం హర్ ఘర్ తిరంగా అని అన్నారు.

**అజాద్ అమృత్ మహోత్సవం**
భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం పేరు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్.భారత స్వాతంత్ర్య దినోత్సవం 2022 ఆగస్టు 15కు 75 వారాల ముందు ప్రారంభమవుతుంది. 2023 స్వాతంత్ర్య దినోత్సవం వరకు కొనసాగింది.ంప్రతి సంవత్సరం దేశ భక్తి చాటి చెబుతూ, జాతీయ భావనతో మనం భారతీయులందరం ఒక్కటే అని పిలుపునిచ్చి పార్టీ శ్రేణులను, విద్యార్థులను, వివిధ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రతి బూత్, డివిజన్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరు కూడా వారి వారి ఆవరణలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో కన్వీనర్ ఆనంద్ , కో కన్వీనర్ కాసు శిల్ప, భాకం హరిశంకర్, కుడికల శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**-నిండైన భారతీయతకు నిజమైన అందాన్నిచ్చేది చేనేత వస్త్రాలే**
**-లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు :**
అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తవాడ సెంటర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం 20 మంది చేనేత కార్మికులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. నిండైన భారతీయతకు నిజమైన అందాన్నిచ్చే చేనేత వస్త్రాలను ధరించి నేతన్నలకు ప్రోత్సాహాన్ని అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్,గౌరవాధ్యక్షులు కుసుమ సతీష్,సెక్రటరీ గోరంట్ల రాజు, రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, బేతి అశోక్, భాసాని శ్రీనివాస్,కూరపాటి సంపత్, మాస బత్తుల కుమార్, వలస సుధాకర్, కుచన రమేష్,తుమ్మ రమేష, మదనయ్య, ఆడెపు




బిక్షపతి, పిట్ట రాజేంద్రప్రసాద్, డి ఎస్ మూర్తి, చేనేత కార్మికులు, కులబాంధవులు, తదితరులు పాల్గొన్నారు.



# అంటు మామిడి సాగు..లాభాలు బాగు..!!





- కూసుమంచి కేంద్రంగా అంటు మామిడి సాగు
- చిన్న, సన్నకారు రైతులు ఏడాదంతా బిజీబిజీ..
- మండలంలో అధికమొత్తంలో మొక్కలపెంపకం
- తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి
- ఒక్కో మొక్కపై రూ.15ల పైచిలుకు పెట్టుబడి
- అమ్మబోయేనాటికి మొక్క రూ.25లు ఆ పైన..
- అనుకూలించకపోతే నష్టపోయే ప్రమాదం..
- కంటికిరెప్పలా కాపాడాలంటున్న రైతులు
- ప్రభుత్వం నుంచి సహకారం ఉండాలంటున్న పెంపకందారులు





**పాలేరు ఆర్సీ,07 ఆగస్టు (తరంగాలు)**
ఒకే చెట్టుకు అనేక రకాల మామిడి కాయలను కాయించడం ఒక్క మామిడి చెట్టుకే సాధ్యం. ఇంటిలోని పెరడులో పెంచే చెట్టుకు ఈ విధంగా ఒకే చెట్టుకు అనేక రకాల మామిడి కాయలను కాయిస్తే అన్ని రకాలను తిన్నట్టు ఉంటుంది. 'ట్రీ టాప్ గ్రాఫ్టింగ్' ద్వారానే ఇది సాధ్యం. ఇలా అంటు మామిడి మొక్కల సాగు కూసుమంచి మండలంలో విస్తృతంగా కొనసాగుతుంది. ఈ అంటుమామిడి మొక్కల సాగుతో లాభాలు కూడా అందుకు తగినట్లుగానే ఉంటాయని, ఆదమరిస్తే అదేరీతిలో నష్టాలు రావడానికీ అవకాశం లేకపోలేదని కూసుమంచి మండలం, వాల్యాతండాకు చెందిన రైతు వడ్త్యా శ్రీను తెలుపుతున్నాడు..

**15సంవత్సరాలుగా సాగు..**
తాను గత 15సంవత్సరాలుగా మామిడి మొక్కలు అంటుకట్టి వాటిని వేరే ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలుపుతున్నాడు. తాను 'నవ్యశ్రీ శివవెంకట నర్సరీ' అనే పేరుతో నర్సరీ స్థాపించి తాను ఈ వ్యవసాయ,వ్యాపారం చేస్తున్నానంటున్నాడు. తాను బంగినపల్లి, మల్లిక, ఏసర్, హిమావతి, కొత్తపల్లి కొబ్బరి, పండరిమామిడి, సోనారేక, పునాస, తోతాపురి, నీలం, జలాలు, పెద్దరసాలు, చిన్నరసాలు ఇలా సుమారు 22నుంచి 25 రకాల చెట్లను తాను పెంచే మొక్కలకు అంటు కడుతున్నట్లు తెలుపుతున్నాడు.

**సాగులో మెలకువలు అవసరం..**
అంటుమామిడి మొక్కల సాగులో మెలకువలు అవసరం. మొక్కను పెంచాలంటే ముందుగా మామిడి టెంకలు నాణ్యమైన వాటిని ఎంచుకుంటాం. వీటిని తెలంగాణలో సిద్ధిపేట నుంచి తీసుకువస్తాం. ఒకబస్తా టెంకల ధర రూ.3500 ఉంటుంది. వాటినుంచి నాణ్యమైన మొక్కలు 2000 వస్తాయి. టెంకలను నాణ్యమైనవాటిని ఎంచుకుని వాటిని కూలీలసహాయంతో సారవంతమైన మట్టిని ప్యాకెట్లలో నింపి వాటిలో టెంకలు విత్తుతాం..అలా మొక్క మొలచిన తరువాత 60నుంచి 70రోజులలో మొక్కకు అంటు కట్టి, 7నెలల కాలం వయసు వచ్చినమొక్కలను విక్రయిస్తాం. ఈ ఏడు నెలలకాలంలో కూలీలతో మొక్కలను సంరక్షిస్తుంటాం.

**మెదక్ నుంచి గ్రాఫ్టింగ్ పుల్లలు తెస్తాం..**
తమ వ్యవసాయ క్షేత్రంలో పెరిగిన మొక్కలకు మెదక్ జిల్లానుంచి గ్రాఫ్టింగ్ పుల్లలు విడతలవారీగా, కూలీస సంఖ్యను బట్టి తీసుకుని వచ్చి అంటుకట్టే ప్రక్రియ పూర్తిచేస్తాం. ఈ మొక్కలు పెంచేందుకు మట్టినిల్వచేసే పాలిథిన్ కవర్లు క్వింటా ఒక్కంటికి రూ.13వేలు పైచిలుకు చెల్లించి తెస్తే అందులో 18నుంచి 20వేల కవర్లు ఉంటాయి అలా ప్రస్తుతం తాను 3లక్షల మొక్కలు సాగుచేస్తున్నానని తెలిపాడు. ఒక్క చెట్టుకే కావలసిన రకాల కొమ్మలను అంటు కట్టి రకరకాల కాయలను కాయించవచ్చు. అని రైతు తెలుపుతున్నాడు.

**ప్రభుత్వం ఆదుకోవాలి..**
ఈ వ్యవసాయంలో లాభాలు రాకపోగా నష్టాలూ వస్తాయి...మొక్కలు కావాలని వచ్చే వ్యాపారులు ఒక్కోసారి లోడు ఎత్తినతరువాత డబ్బుచెల్లిస్తామని చెప్పి ఇవ్వకపోవడం, వాతావరణం అనుకూలించకపోవడం తదితర కారణాలచేత నష్టపోవచ్చు. ప్రభుత్వ పరంగా మొక్కలు పెంచే రైతులకు ప్రభుత్వం ఆసరాగా ఉండాలని ఈ సాగుచేసే రైతులందరి తరపున కోరుతున్నట్లు రైతు వడ్త్యా శ్రీను కోరుతున్నాడు..

# కేసముద్రంలో పలు రైళ్ల హాల్టింగ్...
# గతంలో ఉన్న రైళ్లను పునరుద్ధరణ చేయాలి...




-కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని కలిసిన ఎంపీ బలరాం నాయక్ ...



**మహబూబాబాద్., ప్రతినిధి, ఆగస్టు.07,(తరంగాలు)**
గురువారం ఢిల్లీలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ నిమర్యాదపూర్వకంగా కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, వారు ఎంపీ బలరాం నాయక్,ని కలిసి కేసముద్రం మండలం పలు రైళ్ల హాల్టింగ్ మరియు గతంలో హాల్టింగ్ ఉన్న రైళ్లను పునరుద్ధరణ విషయం గురించి చర్చించారు.అనంతరం ఎంపీ బలరాం నాయక్ తో నాగేశ్వరావు,కలిసి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రణ్వీత్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో కేసముద్రం రైల్వేస్టేషన్లో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ అప్,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్,మణుగూరు ఎక్స్ప్రెస్, మచిలీపట్నం ఎక్స్ప్రెస్ లను పునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని రైల్వే శాఖ సహాయ మంత్రినీ కోరారు.

## అమెరికా డాల్లాస్ లో సింగపురం ఇందిర కి ప్రత్యేక ఆహ్వానం





**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 7,(తరంగాలు):**
యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశంలో టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ సిటీ లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ వారు నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర వారితో పాటు వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఇందిరారికి వారు శాలువాలతో సన్మానించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ స్థితిగతుల గురించి చర్చించుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి, రాష్ట్రంలో పార్టీ మరింత బలపడడానికి మరి ఇతర అంశాలపై మాట్లాడారు. తను ఇంచార్జిగా నిర్వహిస్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై కూడా చర్చించారు.ఈ సమావేశం లో తాజా పరిస్థితులపై పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కలిసి వివరించాలని నిర్ణయించారు.అదేవిధంగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని సింగపురం ఇందిర హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సౌత్ వెస్ట్ ప్రెసిడెంట్ గురుదేవ్ ,కన్వీనర్ నీరజ్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అచ్యుత్ ,జనరల్ సెక్రటరీ రమణారెడ్డి , కోశాధికారి కంచర్ల భగీరథ,టిపిసిసి సభ్యులు సూర్యోదే రాహుల్,భాగ్యనగర్ వేణు,శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 7,(తరంగాలు):**
మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన చావనబోయిన కుమార్ తండ్రి చావనబోయిన యాకయ్య దశ దిన కర్మ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా యాకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం జఫర్ గడ్ వడ్డెగూడెం గ్రామానికి చెందిన జిట్టేబోయిన సోమయ్య ఇటీవల మరణించగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ లు బిక్షపతి, గుజ్జరి రాజు, అయోధ్య, ఇల్లందుల శ్రీనివాస్ సుధాకర్ బాబు, కృష్ణ మూర్తి, హరి ప్రసాద్ అశోక్ శ్రీధర్ సారంగం, స ఓం నారాయణ,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నాగేశ్వర్ రావు...

**మహబూబాబాద్.,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.0 7,(తరంగాలు)**
గురువారం న్యూ ఢిల్లీ లోని పార్లిమెంట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని,టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,తోకలిసి మర్యాదపూర్వకంగా కలిసిన కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,వారితోపాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారుదయాకర్,నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.





## కేసముద్రంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**మహబూబాబాద్., ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.07, (తరంగాలు)** గురువారం కేసముద్రం మండల పద్మశాలి సంఘం భవనంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అన్ని రాజకీయ పార్టీలు కూడా రాబోయే ఎలక్షన్లలో పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.ప్రధాన కార్యదర్శి కాముని కుమారస్వామి, కోశాధికారి బొద్దుల సురేందర్, కుల భాందవులు సామల నరసయ్య, బొద్దుల జనార్ధన్, గుల్లే పెల్లి రాజేష్ ,గుంటుక రాజేందర్,రాపాక కుమారస్వామి,ఆమంచి వెంకన్న,రుద్ర శ్రీకాంత్, అనుమాండ్ల సమ్మయ్య, మిడతనపెల్లి ప్రకాష్, చిట్యాల వీరన్న,మాధ కుమార్, రాజు దాసరి,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## యూత్ జిల్లా అధ్యక్షుని సురేష్ నాయక్ కుమారుడు వేడుకల్లో పాల్గొన్న ఉమా మురళి నాయక్



**మహబూబాబాద్.,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు. 07, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్ కుమారుడి ప్రథమ పుట్టినరోజు వేడుకలను కురవి మండల కేంద్రంలోని ఈశ్వర సాయి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేరకు పుట్టినరోజు వేడుకలకు ముఖ్య అతిథిగాపాల్గొన్న మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్, స్థానిక ఎమ్మెల్యే సతీమణి భూక్య ఉమా - మురళి నాయక్ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బండారి వెంకన్న, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, పోలే పాక నాగరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తరాల అర్చన - వీరేష్ యాదవ్, దంపతులు. మాజీ ఉప సర్పంచ్ ఎండి రఫీ, బాదావత్ పవన్ కళ్యాణ్,ఎస్టి సెల్ నాయకులు అజ్మీర రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్,మహిళ టౌన్ పార్టీ అధ్యక్షులు ప్రభురాణి, జూకంటి కుమార్ స్వామి, గుల్లపల్లి రాజేష్, మమత, శ్రీకాంత్,ఇతరుదిలు పాల్గొన్నారు.

## లావుడ్యా స్వామి ని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.



**చెన్నారావుపేట ఆగస్టు 7 (తరంగాలు)** కాంగ్రెస్ కార్యకర్తలలావుడ్యా స్వామిని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు..చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో కాంగ్రెస్ యువ కార్యకర్త స్వామి తల్లి లావుడ్యా బుజ్జి ఆకస్మికంగా మరణించగా ఆమెపార్ధీవదేహానికి పూలమాలవేసినివాళులర్పించారుఅనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ అధ్యక్షుడు బోనగిరి సారయ్య గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న బోనగిరి స్వామి కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బాధవత్ చందర్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భూక్య అరవింద్ సీనియర్ నాయకులు బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ ముత్యం భద్రయ్య మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్ పెద్దమ్మల రాజేందర్ తేజవత్ భద్రు ఇస్లావత్ వీరు బాధవత్ బాలు నాయక్ ఇస్లావత్ భద్రు బాధవత్ కిశోర్ ఇస్లావత్ రాంచందర్ తేజవత్ శివ బీమా మల్లు బాలు షేక్ కయూజ్ కరెడ్ల శివ బాధవత్ సురేష్ ఒంటరి రాజు వెంకటేష్ ప్రసాద్ ఒంటరి అశోక్ బాధవత్ రవి ఇస్లావత్ అనిల్ రాజు తేజవత్ శ్రీకాంత్ పడిదం రాకేష్ గోనియా లచ్చి రాం బోనగిరి రాజు పెండ్యాల నగేష్ మహిళలు మంజుల సునీత భద్రమ్మ సరిత అరుణ బద్రి కమల మమత విమల రజిత లచ్చమ్మ సుక్కి తదితరులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలకు పరామర్శించిన మార్కెట్ చైర్మన్ పరామర్శ

**చెన్నారావుపేట ఆగస్టు 7 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోనిపల్లి గ్రామాలలోబాధిత కుటుంబాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పరామర్శించారు.. ఎల్లాయగూడెం మాధవ నగర్ గ్రామ యువజన కాంగ్రెస్ నాయకుడు పుటికల అఖిల్ మరియు పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్త ఎగిత చిలుకమ్మ భూక్య లచ్చ లు మరణించగా నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పరామర్శించారు..చెన్నారావుపేట మండలం పాపయ్య పేట మాధవనగర్ లో అనారోగ్యంతో మరణించిన పుటికల నర్సయ్య ఎగిత చిలుకమ్మ భూక్య లచ్చ ల పార్ధీవ దేహాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ పూలమాలవేసినివాళు లర్పించారుఅనంతరంవారికుటుంబసభ్యులను పరామర్శించారు..అనంతరం కాంగ్రెస్ పార్టీపక్షాన ఆర్థికసహాయం. అందించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు భూక్య







భాస్కర్ మండల కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల కనకమల్లు కంచె ప్రభాకర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ బొంత శ్రీను మాజీ ఎంపీటీసీ వెంకన్న వీర స్వామి కుండే కుమారస్వామి బాషబోయిన రమేష్ మేడి సంతోష్ రవి బాషబోయిన భిక్షపతి పానుగంటి ప్రభాకర్ అశోక్ గంధం బుచ్చి రాములు పోతరాజు నర్సయ్య మగ్గిడి సాంబయ్య మంచాల సారయ్య దాసరి సాంబయ్య ఉప్పరి కొమురయ్య మహేందర్ సమ్మయ్య కంచ కొమురయ్య కుమారస్వామి మహేందర్ అన్న కొమురయ్య కమలయ్య రూపిక సుమన్ ఎస్సి సెల్ నాయకులు కన్నం సందీప్ మేడి సాయి కుమార్ హంస వినోద్ కాలేపాక ఎల్లస్వామి మంచాల శ్రీను బేతం రాజు గటిగొప్పుల సాంబయ్య గాదె అశోక్ జల్లే బాలక్రిష్ణ సాంబరాజు సాయికుమార్ దిలీప్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఇంక్రిమెంట్ కట్ చేయండి





**-విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం**

**-సంగెం మండంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు భూభారతి,ఇందిరమ్మ ఇళ్ల ప్రగతిని పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**సంగెం, ఆగస్టు 7,తరంగాలు:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఇంక్రిమెంట్ కట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం సంగెం మండలంలో తహసిల్దార్ , ఎంపీడీవో కార్యాలయాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక సందర్శించి తనిఖీలు నిర్వహించారు.సంగెం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీడీవో రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ సిబ్బంది వ్యక్తిగత రిజిస్టర్లు నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ మెమో జారీ చేస్తూ, ఇంక్రిమెంట్లు నిలుపుదల చేయాల్సిందిగా ఎంపీడీవో ను ఆదేశించారు.ప్రజా పాలన సేవ కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారా అని ఆరా తీసిన కలెక్టర్ వివరాలను పరిశీలించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని గురించి అధికారులకు వివరాలు అడిగి తెలుసుకొని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన సర్వే ఆశ జనకంగా లేదని ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేసి పది రోజుల్లో పూర్తి చేసి నివేదించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శుల వెంట పడి లబ్ధిదారులు అందరు ఇల్లు నిర్మించుకునేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.అక్కడినుండి తహసిల్



కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ సిబ్బంది హాజరు రిజిస్టర్,ఇన్ వర్డ్ అవుట్ వర్డ్ రిజిస్టర్ పరిశీలించి,ప్రతి కార్యాలయంలో మూమెంట్ రిజిస్టర్, టు డైరీ అడ్వాన్స్ రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు.వ్యక్తిగత రిజిస్టర్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన జూనియర్ అసిస్టెంట్ ను తాఖీదులు జారీ చేసి ఇంక్రిమెంట్ నిలుపుదల చేయాలన్నారు. ఉద్యోగులు పనితీరు మెరుగు పర్చుకోవాలని సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై గ్రామాల వారిగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో అన్ని మోడల్స్ లో అర్జీల పరిష్కారం, పెండింగ్, నోటీసుల జారీ పూర్తయిందా అని కలెక్టర్ తెలుసుకొని, భూభారతి దరఖాస్తులను అత్యంత ప్రాధాన్య ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలన పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రికార్డుల గదిను పరిశీలించి క్రమపద్ధతిలో రికార్డులను ఉంచి నివేదిక పంపాలన్నారు. ఎంపీడీవో, తహసిల్ కార్యాలయాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సంగెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు.



ఏఎన్ఎం రోగి కు మందులు ఇచ్చినట్లు గమనించిన కలెక్టర్, డాక్టర్ ఉండగా, డాక్టర్ను సంప్రదించకుండా నేరుగా రోగి కు మందులు ఇవ్వడం సరికాదని, ఏ ఎన్ ఎం కు షోకాజ్ నోటీస్ జారీ చేయాల్సిందిగా డి ఎం హెచ్ ఎం ఆదేశించారు.పీహెచ్సీలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ వ్యాక్సినేషన్ గర్భిణులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఫీవర్ సర్వే పటిష్టంగా నిర్వహించాలన్నారు .ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ల నిల్వలు, ఫార్మసీ ద్వారా మందుల పంపిణీ పరిశీలించిన కలెక్టర్ ప్రతి మందు ఈ ఔషధ ద్వారానే జారీ చేయాలన్నారు. ఫార్మసీ స్టోర్ రూమ్ లో స్టాక్ రిజిస్టర్లో పారాసెటమాల్ టాబ్లెట్స్ తగినంతగా ఉన్నప్పటికీ అధికంగా ఇండెంట్ తెప్పియ్యడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫార్మసిస్ట్ కు షో కాజ్ నోటీసు జారీ చేయాలని డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, తహసిల్దార్ రాజ్ కుమార్,ఎమ్మార్వో రవీందర్, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మండల టాస్క్ ఫోర్స్ బృందం**

**చెన్నారావుపేట ఆగస్టు 7 (తరంగాలు)** ఈ నెల 11న సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సరోజ ఆధ్వర్యంలో మండల టాస్క్ ఫోర్స్ బృందం సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మరియు అంగన్వాడీ కేంద్రాలలో



3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండాజోల్ 400 మిల్లి గ్రాముల మందు బిళ్ళను పిల్లలకు నమిలి మింగించాలని సూచించారు. 3 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వరకు ఒక మాత్ర మింగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మహ్మద్ అభిద్ అలీ, మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో శ్రీవాణి, మండల విద్యాధికారి సరళ, డాక్టర్ వినోద్ కుమార్, సిహెచ్ఓ భద్రయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం నాగరాజు RNI . TELTEL / 2022 / 83463 జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష.






**-పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు తాగించాలి**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 07,తరంగాలు:** తల్లిపాలు శిశువుకు శ్రీరామరక్ష అని , తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరిగి శిశువులు ఆరోగ్యంగా ఉంటారని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని సికేఎం ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశువు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థులచే తల్లిపాల గొప్పతనం గురించి బాలింతలు గర్భిణులకు వివరించారు. తల్లిపాల విశిష్టతను వివరిస్తూ వేసిన నాటకం ఆకట్టుకుంది.

ఈ సందర్భంగా కలెక్టర్ గర్భిణీలు,బాలింతలను ఉద్దేశించి మాట్లాడుతూ శిశువు పుట్టిన తప్పనిసరిగా గంటలోపు మొర్రు పాలు తాగించాలన్నారు. శిశువుకు తప్పనిసరిగా తొలి ఆరు నెలలు తల్లిపాలే తాగించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, బాలామృతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. స్కానింగ్, వ్యాక్సిన్ వేసే సమయాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం బాలింతలకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు.

**ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కలెక్టర్**

ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పేషెంట్లకు నేరుగా అందుతున్న వైద్యం పట్ల అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వేచియుండుటకు ఏర్పాటుచేసిన బెంచీలను పరిశీలించి గర్భిణీలతో నేరుగా కుర్చీలు లేదా బెంచీలలో సౌకర్యవంతంగా ఉంటుందా అని అడిగి గర్భిణులు కోరిన మేరకు వారికి బెంచిల స్థానంలో కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రతను పాటించాలన్నారు. వర్షపు నీరు కారకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆసుపత్రి బయట పరిసరాలలో కలెక్టర్ అధికారులు వైద్యులతో పరిశీలించారు. పిచ్చి చెట్లను తొలగించాలని, డ్రైన్స్ సక్రమంగా నిర్వహించాలని, ఎలుకలు రాకుండా నాలుగు రోజుల్లోగా పూర్తి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి డబ్ల్యు ఓ రాజమణి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, వైద్యాధికారులు సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నరావుపేట ,నెక్కొండ ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ సెక్రటరీగా వీరగొని స్వప్న

**విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలి**
**చెన్నారావుపేట ఎంఈఓ బైరి సరళ**




**చెన్నారావుపేట ఆగస్టు 7 (తరంగాలు)** చెన్నారావుపేట మరియు నెక్కొండ మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) జోనల్ సెక్రెటరీగా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవ్యాయామఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుచెన్నారావుపేటమండల. విద్యాశాఖ అధికారి బైరి సరళ తెలిపారు.ఈరోజు ఝల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ సమావేశానికి ఎంఈఓ సరళ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థులకు క్రీడల పై ఆసక్తిని పెంపొందించేలా, వారిని జిల్లా రాష్ట్రస్థాయిలో తీర్చిదిద్దేలా వ్యాయామ ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలని కోరారు. వారిని ఉత్తమక్రీడాకారులుగాతీర్చిదిద్దాలని కోరారు. శారీరకంగాబలంగాఉన్న వారేమానసికంగా దృఢంగాఉంటారని, క్రీడలద్వారా విద్యార్థులలో. పోటీ తత్వం పెరుగుతుందని, రెండు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు రాబోయే రోజుల్లో జరిగే జోనల్,జిల్లాస్థాయిక్రీడోత్సవాల్లో. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చొరవ చూపాలని కోరారు. జోనల్ సెక్రెటరీగాఎన్నికైన వీరగోనిస్వప్ననుఅభినందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మరియు నెక్కొండ మండలాలకు చెందినవ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి సతీష్, నరసింహులు, సుజాత,కమలమ్మ, మంజుల పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వరమైన సేవలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయం, ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా (ఇన్చార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్., ప్రతినిధి, ఇనుగుర్తి, ఆగస్టు0 7, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో,తహసిల్దార్, కార్యాలయాలు, ఫర్టిలైజర్ షాప్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లను జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధానంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, రైతులకు సంబంధించి ఎరువుల నాణ్యత, ప్రజలకు సత్వరమైన సేవలు పై ప్రత్యేక దృష్టి పెట్టి పారదర్శకంగా కార్యకలాపాల నిర్వహణకు శ్రీకారం చుట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన విధులను క్రమం తప్పకుండా చిత్తశుద్ధితోపనిచేయాలన్నారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమున్న చోట వైద్యశిబిరాలునిర్వహించాలని, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్లకు అందుబాటులో వైద్యులు ఉండాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,రానున్న రోజుల్లో నిర్వహించే నూలు పురుగు దినోత్సవం, బోదకాలు నివారణ కార్యక్రమం మందుల పంపిణీ షెడ్యూల్ ప్రకారం సంబంధిత సిబ్బందితో విజయవంతం చేయాలని ఆదేశించారు, ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది హాజరు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు,ఎంపీడీవో, తాహసిల్దార్ కార్యాలయాల ను తనిఖీ చేసి భూభారతి పైల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల ఫైల్లు, పౌరులకు అందే సేవలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని వారికి సూచించిన ప్రకారం సేవలు అందించాలని ఆదేశించారు, మండల కేంద్రంలోని కిషన్ నాయక్ అగ్రి మాల్ సీడ్స్, స్టాక్, తనిఖీ చేశారు,రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు, మందులు, ఫర్టిలైజర్స్ తదితర స్టాకును అందుబాటులో ఉంచాలని నాణ్యమైన విత్తనాలను అందించాలని, రైతు వివరాలు సేకరించి ఆన్లైన్ ద్వారా మాత్రమే ఫర్టిలైజర్స్ ను అమ్మకాలు జరపాలని, సూచించారు, జిల్లాలో డిమాండ్ కనుగుణంగా రైతులకు కావలసిన యూరియా, డిఏపి, తదితర ఫర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయని రైతుల వివరాల ద్వారా ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగిందని అన్నారు, నిత్యం వ్యవసాయ శాఖ అధికారులు విస్తరణ అధికారులు సంబంధిత టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు, కల్తీ ఎరువులు, ఫర్టిలైజర్స్ అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడంజరుగుతుందని అన్నారు,సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై దృష్టి పెట్టినందున, అందుకు అనుగుణంగా వసతి గృహంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాణ్యమైన రుచికరమైన వేడి, వేడి ఆహారాన్ని అందించాలని,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజనాన్ని వడ్డించాలని సూచించారు,పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థినిల యొక్క ఆరోగ్య, మానసిక స్థితిగతులను పరిశీలిస్తూ ఉండాలన్నారు, అవసరం ఉన్నచోట మానసిక వైద్య నిపుణుల చేతకౌన్సిలింగ్నిర్వహించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# లావుడ్యా స్వామి ని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.



**చెన్నారావుపేట ఆగస్టు 7 (తరంగాలు)** కాంగ్రెస్ కార్యకర్తలలావుడ్యా స్వామిని మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు..చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామంలో కాంగ్రెస్ యువ కార్యకర్త స్వామి తల్లి లావుడ్యా బుజ్జి ఆకస్మికంగా మరణించగా ఆమెపార్థీవదేహానికి పూలమాలవేసినివాళులర్పించారు అనంతరం వారికుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలో. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మాజీ అధ్యక్షుడు బోనగిరి సారయ్య గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న బోనగిరి స్వామి కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బాధవత్ చందర్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భూక్య అరవింద్ సీనియర్ నాయకులు బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ ముత్యం భద్రయ్య మాజీ ఉప సర్పంచ్ వీరు నాయక్ పెద్దమ్మల రాజేందర్ తేజవత్ భద్రు ఇస్లావత్ వీరు బాధవత్ బాలు నాయక్ ఇస్లావత్ భద్రు బాధవత్ కిశోర్ ఇస్లావత్ రాంచందర్ తేజవత్ శివ బీమా మల్లు బాలు షేక్ కయాజ్ కరెడ్ల శివ బాధవత్ సురేష్ ఒంటరి రాజు వెంకటేష్ ప్రసాద్ ఒంటరి అశోక్ బాధవత్ రవి ఇస్లావత్ అనిల్ రాజు తేజవత్ శ్రీకాంత్ పడిదం రాకేష్ గోనియా లచ్చి రాం బోనగిరి రాజు పెండ్యాల నగేష్ మహిళలు మంజుల సునీత భద్రమ్మ సరిత అరుణ బద్రి కమల మమత విమల రజిత లచ్చమ్మ సుక్కి తదితరులు పాల్గొన్నారు..

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి





**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు7, తరంగాలు:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ఉదయం ఖిలా వరంగల్లోని ఖుష్ మహల్ మైదానంలో నిర్వహించే వేడుకల్లో జండా వందన కార్యక్రమాన్ని అవసరమైన అన్ని ఏర్పాట్లు, వేదికను అలంకరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజా ప్రతినిధులు స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు ఇతర అతిధులకు వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు.తాగునీటి సౌకర్యం,మొబైల్ టాయిలెట్ లో రైన్ ప్రూఫ్ టెంట్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన సాధించిన ప్రగతిని చాటి చెప్పాలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్లను, ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగేలా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారి ను ఆదేశించారు. అంబులెన్స్ అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు.ఆయా శాఖలలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతిపాదనలు గడువులోగా అందించాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, డి జెడ్ పి, సిఈ ఓ రామిరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్ డి ఓ కౌసల్యాదేవి,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మానం

**సన్మానించిన లైన్స్ క్లబ్ అధ్యక్షుడు వేపాల సతీష్**




**నకిరేకల్,ఆగస్టు 7 (తరంగాలు)** నకిరేకల్ పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేపాల సతీష్ కార్యదర్శి సూర్యచంద్రరావు చేనేత సహకార సంఘం చైర్మన్ చిలుకూరు లక్ష్మీ నరసయ్య మాజీ చైర్మన్ రావిరాల మల్లయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కల్వల మోడల్ స్కూల్లో ఘనంగా తీజ్ ఉత్సవాలు...





కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్

**మహబూబాబాద్,ప్రతినిధి, కే సముద్రం,ఆగస్టు.07, (తరంగాలు)**
కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ కళాశాల యందు తీజ్ పండుగ ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిమి నవీన్ మాట్లాడుతూ మా పాఠశాలలో కుల మతాలకతీతంగా అన్ని పండుగలు ఒక క్రమ పద్ధతిలో జరపడం ఈ కళాశాల యొక్క ఆనవాయితీ 9,రోజులు నిర్వహించిన, ఈ కార్యక్రమాలు చివరి రోజు ఘనంగా మా విద్యార్థులు నిర్వహించారు. గిరిజన సాంప్రదాయ దుస్తులను ఉపాధ్యాయులను అలంకరించి చక్కటి పైరు పంటలు పండాలని, విద్యాభివృద్ధి వృద్ధి చెందాలని ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ, సంతోషాలతో, ఉండాలని ప్రిన్సిపాల్ కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్ణచందర్, నాయక్, కృష్ణ నాయక్,, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, చంద్రశేఖర్, సోమయ్య సురేందర్, నరసయ్య, దుర్గాప్రసాద్, యాకయ్య, శ్రీదేవి జయ రేఖ శ్వేత విజయ కుమారి ఫిజికల్ డైరెక్టర్ లలిత ప్రవళిక అరుణ భాయ్ వీరబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి దుర్మరణం





**పాలేరు ఆర్సీ,07ఆగస్టు (తరంగాలు) :**
కూసుమంచి మండలంలోని పాలేరు అవుట్ ఫాల్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలేరు రిజర్వాయర్ ప్రాంతంలో విధులు నిర్వర్తించే వర్క్ ఇన్ స్పెక్టర్ దుర్మరణం పాలైయ్యారు. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు ఎన్ఎస్పీ కెనాల్ పై డ్యూటీలో ఉన్న వర్క్ ఇన్ స్పెక్టర్ బండ్ల హుస్సేన్ (57) సాయంత్రం సుమారు 4:25గంటల ప్రాంతంలో పాలేరు అవుట్ ఫాల్ నుంచి మోటార్ సైకిల్ పై పాలేరు వైపు వస్తుండగా పాలేరు రిజర్వాయర్ బ్రిడ్జీ మీదకు రాగానే హైదరాబాద్ పైపు నుంచి, ఖమ్మంవైపు వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో హుస్సేన్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, చెన్నూరుగూడెం గ్రామ నివాసి అయిన హుస్సేన్ కుమారుడు బండ్ల అనీల్ నాయుడు ఆర్టీసీ డ్రైవర్ మితిమీరిన వేగంతో, అజాగ్రత్తగా బస్సు నడపడం తోనే తన తండ్రి చనిపోయాడని, ఈ ఘటనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# పోలీస్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని సందర్శించిన

**వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**







**ఐనవోలు,ఆగస్టు 7,తరంగాలు :**
ఐనవోలు పోలీస్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోలీస్ స్టేషన్ కు ఒక్క ఎకరం మాత్రమే కేటాయించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఒక ఎకరం స్థలం సరిపోదని స్థానిక ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ను కోరగా మరొక రెండు ఎకరాల గవర్నమెంట్ స్థలాన్ని స్థానిక ఎమ్మార్వో సహకారంతో ఎమ్మెల్యే కేటాయించడం జరిగిందని పోలీసు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పోలీస్ అధికారుల తో కలిసి డిసిపి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మామునూరు ఏసీపీ వెంకటేష్ , సీఐ రమేష్ , పర్వతగిరి సీఐ రాజగోపాల్ , మామునూరు ఎస్ఐ శ్రీకాంత్,ఐనవోలు ఎమ్మార్వో విక్రమ్, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్, ఐనవోలు పాత్ ఫైండర్ స్కూల్ ప్రిన్సిపల్, టీచర్లు ,విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలి

**-జాన్ వెస్లీ, వల్లందాస్ సుధాకర్**
**-పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, ప్యాడ్స్,వాటర్ బాటిల్స్ పంపిణీ**

**మహబూబాబాద్.,ప్రతినిధి, కేసముద్రం, ఆగస్టు.07, తరంగాలు:**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ లోని చైతన్య నగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో గురువారం పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ జన్మదినం సందర్భంగా 30 మంది విద్యార్థిని,విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్స్, ప్యాడ్స్,డ్రాయింగ్ పెన్సిల్స్,పెన్నులు, పెన్సిల్,వాటర్ బాటిల్స్,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాస్టర్స్ లీడర్స్ కమిటీ,నాయకులు జాన్ వెస్లీ, పాస్టర్ సుధాకర్,లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని,పెళ్లి రోజులు,పుట్టినరోజులకు వృధా ఖర్చు పెట్టకుండా నిరుపేదలకు సహాయ,సేవ కార్యక్రమాలు చేపట్టాలని యువతకు వారు పిలుపునిచ్చారు. హెచ్ ఎం టి రమేష్ మాట్లాడుతూ బనిశెట్టి విజయ పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం వారికి కావాల్సిన సహాయం




అందించడంతో ఆనందం వ్యక్తం చేశారు. పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బనిశెట్టి విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ పిల్లలు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, ఉదయమే లేసి చదువుకోవాలని, రన్నింగ్ వ్యాయామాలు చేయాలని, సేవ గుణాన్ని అలవాటు చేసుకోవాలని, కష్టపడి పట్టుదలతో చదువుకోవాలని, తల్లిదండ్రులకు సమాజానికి దేశానికి, ఒక మంచి పేరు తీసుకురావాలని అన్నారు. రాబోయే రోజుల్లో, ఆ దేవుడి దయ, ప్రజల దీవెనలు, మాకు ఉంటే,ప్రపంచమంతా సేవ కార్యక్రమం చేపట్టతామని వారన్నారు. ఈకార్యక్రమానికిఎం కపిల్, జె జోష్న , వల్లందాస్ కల్పన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**ప్రకృతితో ముడిపడిన పండుగ**
**గిరిజన గ్రామంలో మొదలైన సందడి**

**మహబూబాబాద్., ప్రతినిధి, కేసముద్రం,ఆగస్టు 07, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో పీక్ల తండా విలేజ్ లోక్య తండా లో గిరిజన బంజారా తొమ్మిదిరోజులపాటు రోజుకో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. నానబెట్టిన శనగలను రేగిముళ్లను గుచ్చే ఒక విలక్షణమైన ఆచారాన్ని బోరడిఝుష్కేరో పేరుతో పిలుస్తారు. గోధుమలను బుట్టలో చల్లడం సాయంత్రం నిర్వహిస్తారు. పెండ్లికాని ఆడపిల్లలు రేగిముళ్లకు శనగలు గుచ్చుతుంటే వారికి బావ వరుస అయినవారు ముళ్లను కదిలిస్తారు. అయినా అమ్మాయిలు సహనంతో శనగలను ముళ్లకు గుచ్చాల్సి ఉంటుంది. తీజ్ ఎంత ఏపుగా, పచ్చగా పెరిగితే తమకు నచ్చిన జీవితభాగస్వామి వస్తారని విశ్వసిస్తారు. ఏడో రోజు రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దను మేరామ



అమ్మవారికి సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బంజారుల ఆరాధ్యదేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారు. చివరిరోజు నిమజ్జనం కనుల పండువగా నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో ఉండే తమ బంధువులను ఆహ్వానిస్తారు. మొలకల బుట్టలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువతులు తీజ్‌ను తలపై పెట్టుకుంటారు. తీజ్‌ను పెద్దల తలపాగాలో ఉంచి ఆశీర్వాదాలు తీసుకుంటారు. తీజ్‌బుట్టలను తలపై ఉంచుకొని డప్పుచప్పుళ్లతో సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ





ఆటాపాటలతో బయలుదేరి చెరువుల్లో తీజ్‌ను నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధరావత్ రవి, మాజీ ఉప సర్పంచ్ శంకర్,తండా నాయకులు వీరా సింగ్ బాలాజీ,రవి నాయక్, మహిళలు ఇతరిదిలు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు మైక్రో యాక్షన్ ప్లాన్

**-వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొనాలి**
**-జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బి. సాంబశివరావు**

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 7,తరంగాలు :**
నులిపురుగుల నివారణకు మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బి. సాంబశివరావు తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం గురించి వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఆగస్ట్ 11 మరియు మాప్ అప్ (తిరిగి ) ఆగస్ట్18 ,2025న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1328 పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ సెంటర్లలో 96214 బాలురు 99954 బాలికలు , మొత్తం 196168 విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. సిబ్బంది ద్వారా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ఈ జాతీయ నులిపురుగుల నివారణ



కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.
ఒక సంవత్సరము నుండి రెండు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సగం టాబ్లెట్ చూర్ణం చేసి నీళ్లలో వేసి త్రాగించాలని, రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలకు పూర్తి ట్యాబ్లెట్ నమిలి మింగాలని కోరారు. పిల్లలలో నులిపురుగులు శరీరంలో ఉండడం వలన వారి శారీరక, మానసిక అభివృద్ధి జరగకపోవడం, నీరసంగా, రక్తహీనతతో చదువుపై శ్రద్ధ లేకపోవడం మొదలగు లక్షణాలు కనిపిస్తాయి.

కావున ప్రతి మండల స్థాయిలో ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు ,సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మెప్మా సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,టీచర్లు, సిడిపిఓలు,గ్రామపంచాయతీ కార్యదర్శులు ,ఎన్జీవోస్ మొదలగువారు ప్రజలలో అవగాహన కల్పించాలని జాతీయ నులిపురుగుల కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమానికి సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగింది. దానికి అనుగుణంగా ప్రతి నులిపురుగుల పంపిణీ కేంద్రాలకు సంబంధించిన మెడిసిన్స్, ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినదని దానికి అనుగుణంగా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.
ఆల్బెండజోల్ టాబ్లెట్స్ తీసుకోవడం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు ఒకవేళ సమస్యలు వచ్చినా కూడా వెంటనే సంబంధిత వైద్యాధికారి సిబ్బంది ద్వారా సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్.కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు , డాక్టర్ రవీందర్, డాక్టర్ అర్చన , డాక్టర్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కుటుంబాలను సన్మానించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సభ్యులు

**భువనగిరి,ఆగస్టు 7,తరంగాలు :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భువనగిరి కు చెందిన,చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన డా.పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షులు,మాజి అధ్యక్షులు, డా.ఎంపల్ల బుచ్చి రెడ్డి ఈ సందర్భంగారోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు సభ్యులు మాట్లాడుతూ,జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు నా యొక్క శుభాకాంక్షలు,చేనేత కార్మికులు ఇంద్రియాలను కూడగట్టుకొని వస్త్రాలను తయారు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇక్కత్ వస్త్రాలకు కళకు ప్రపంచంలోనే ప్రసిద్ధిగాం చిందన్నా రు. ఫ్యాషన్ కు తగ్గట్టుగా వస్త్రాలు తయారు చేస్తే మార్కెటింగ్ బాగా పెరుగుతుం




దన్నారు. ప్రపంచ సుందరీమణులు పోచంపల్లి సందర్శించినప్పుడు,వారు మన వస్త్రాన్ని ధరించడం వల్ల మార్కెట్ పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జ్ఞాన ప్రకాష్ రెడ్డి,కొమ్మిడి రవీందర్ రెడ్డి,పకీర్ కొండల్ రెడ్డి హ్యాండ్లూమ్ రికార్డ్ క్లాత్ అండ్ యారన్ మర్చంట్,అసోసి యేషన్ అధ్యక్షులు దిడ్డి సత్యం,వారి కుటుంబ సభ్యులు,క్లబ్ డైరెక్టర్,బద్దం శ్రీనివాస్ రెడ్డి,రోటరీ క్లబ్ ఆఫ్,భువనగిరి క్లబ్ డైరెక్టర్ దొంత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.